## సృజనాత్మక విభాగపు ప్రశ్నలకు సమాధానములు

### 7. మా ప్రయత్నం

### PAPER - I : PART - A

**1.** 1. 'స్త్రీమైనా' ఈ పదాన్ని విడదీసి సంధి పేరు చెప్పండి.
2. ఈ పేరాలోని ఒక జాతీయాన్ని గుర్తించండి.
3. నాటక రంగంలోకి ఎటువంటి స్త్రీలు రావాలన్నారు ?
4. 'మేమంతా కుటుంబ స్త్రీలం కామా ?' అన్నదెవరు ?

**2.** ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియలో పీఠిక ఒకటి. గ్రంథాన్ని గూర్చిగాని, గ్రంథ నేపథ్యాన్ని గూర్చి గాని కవి లేదా మరే ఇతర వ్యక్తిగాని రాసేటువంటి పరిచయవాక్యాలను పీఠిక అని అంటారు. దీనికే ప్రస్తావన, మున్నుడి, ముందుమాట, ఆముఖం మొదలైన పేర్లు ఉన్నాయి. పీఠికలో విమర్శ ప్రధానంగా ఉంటుంది.

**3.** వివిధ రంగాల్లో కృషిచేసిన మహిళామూర్తుల సేవలను స్మరిస్తూ 'మహిళావరణం' అనే గ్రంథాన్ని కొందరు రచించారు. దీనికి ముందుమాటను ప్రముఖ వ్యాసకర్తలు రచించారు. సమాజంలో వివిధరంగాల్లో రమణీయమైన సేవలను చేసిన వారి త్యాగాలను, సాహసాలను చక్కగా వివరించారు. ఎందరో స్త్రీలు ఉద్యమాలు చేశారు. చదువులు చదివారు. రాజకీయ నాయకులైనారు. డాక్టర్లు అయ్యారు. నాటక, క్రీడ మొదలైన రంగాల్లో రాణించారు. అయినా వారికి తగిన గౌరవం చరిత్రలో దొరకలేదు. పురుషాధిక్యంతో స్త్రీల సేవలను చరిత్ర గుర్తించడం లేదు. స్త్రీలందరు అద్భుతమైన చరిత్ర నిర్మాణానికి ఎంతో మూల్యం చెల్లించారు. ఎన్నో త్యాగాలు చేశారు.

వివిధ రంగాలలో ప్రసిద్ధి చెందిన మహిళలను ఎంపిక చేసి, వారి వివరాలు, వారి ఇంటర్వ్యూలను కలిపి 'మహిళావరణం' అనే పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. ఆర్థికపరమైన భారాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక వందమంది మహిళల గురించి మాత్రమే ఇందులో ప్రస్తావించారు. వారికి సంబంధించిన వివరాలను ఈ పుస్తకంలో పొందుపరచారు. ఈ పుస్తక నిర్మాణంలో ఎందరో తమ సహాయసహకారాలను అందించారు. వారందరి సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి. రచయితలు వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

### PAPER - II : PART - A

**1.** 1. లక్ష్మణరావుకు పలుభాషలు నేర్చుకోవడం అనేక పరిశోధనలకు, చర్చలకు ఉపయోగపడింది.
2. లక్ష్మణరావు శాసనాలు సేకరించి, పరిశోధన చేసి, సాక్ష్యాధారాలతో చరిత్ర రచన చేశారు.
3. తెలుగు ప్రజల కోసం 'ఆంధ్ర విజ్ఞాన సర్వస్వం' రచనకు ఆయన పూనుకున్నాడు.
4. ఇంగ్లీషు పండితుల ఒరవడిలో ప్రామాణిక ప్రతులను ప్రచురించారు.

**2.** 1. ఉన్నవ లక్ష్మీబాయమ్మ 2. మూడుసార్లు
3. భిన్న గ్రామాలనుండి 4. దేవరంపాడు

**3.** నాకు నచ్చిన మహిళ (శ్రీమతి ఇందిరాగాంధీ) : భరతమాత ముద్దుబిడ్డలలో, ఇందిరాగాంధీ ఒకరు. ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మహిళామణులలో, ఇందిర సుప్రసిద్ధురాలు. ఈమె 1917వ సంవత్సరము నవంబరు 19వ తేదీన అలహాబాదులో జవహర్‌లాల్ నెహ్రూ – కమలా నెహ్రూ దంపతులకు జన్మించింది.

ఇందిర శాంతినికేతన్‌లో రవీంద్రుని వద్ద చదివింది. ఈమె గొప్ప దేశ భక్తురాలు. ఈమె భర్త ఫిరోజ్‌గాంధీ, మహమ్మదీయుడు. ఆ వివాహం ఈమెకు మత సహనాన్ని నేర్పింది. ఈమె తండ్రితో పాటు దేశ విదేశాలు పర్యటించి, రాజనీతి చతురజ్ఞ అయ్యింది.

ఈమె భారతదేశ ప్రధానమంత్రిగా 15 సంవత్సరాలు పనిచేసింది. ఆ కాలంలో ఈమె బ్యాంకులను జాతీయం చేసింది. రాజభరణాలను రద్దు చేసింది. భూ సంస్కరణలను చేపట్టింది. 'గరీబీ హఠావో' అని ఈమె ఇచ్చిన నినాదం భారతదేశం అంతటా మారుమ్రోగింది.

ఈమె బడుగువర్గాల ఆశాజ్యోతిగా, దళిత వర్గాల కన్నతల్లిగా పేరు తెచ్చుకొంది. ఈమె గొప్ప సాహసురాలు. గొప్ప రాజనీతిజ్ఞురాలు.

### PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) A | 2) C | 3) D | 4) A | 5) A |
| 6) C | 7) B | 8) A | 9) B | 10) A |

### PAPER - II : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) A | 2) B | 3) D | 4) A | 5) D |
| 6) A | 7) C | 8) D | | |

**జాతీయాలు :**

1. ఒకళ్ళకొకళ్ళకి సంబంధం లేకుండా, ఒకళ్ళకొకళ్ళకి పట్టకుండా ఉండే సందర్భాన్ని ఈ జాతీయం సూచిస్తుంది. యమునానది ఒడ్డున ఎవరికి వారుగా ఉంటారన్నది వాక్యం.
2. శరవేగంతో, అభివృద్ధి దిశగా కొనసాగుతున్న పనిని ప్రభుత్వం అర్థాంతరంగా ఆపేసిన సందర్భంలో ఈ జాతీయం వాడబడుతుంది. "ఆ ఆర్డినెన్సు ప్రజాభివృద్ధికి గొడ్డలిపెట్టు" అని వాక్యం. అభివృద్ధి నిరోధకాన్ని ఈ జాతీయం సూచిస్తుంది.
3. ఏదయినా ఒక చేయరాని పనిని చేయవలసి వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆ పనిని చేయవలసి వచ్చినప్పుడు ఆ సందర్భాన్ని సూచించటానికి ఈ జాతీయం వాడబడుతుంది. "ఆపద్ధర్మంగా అబద్ధం ఆడాను", "క్రొత్త ప్రధాని ప్రభుత్వం వచ్చే వరకూ ఆపద్ధర్మ ప్రధానిగా ఫలానావారి కొనసాగింపు" అని ఈ జాతీయం వాడబడుతుంది.
4. మొత్తం కుటుంబ సభ్యులు పొందుతున్న సుఖదుఃఖాలను గురించి చెప్పే సందర్భంలో ఈ 'ఇంటిల్లిపాదీ' అనే జాతీయం వాడబడుతుంది. పండుగకు ఇంటిల్లిపాదీ ఆనందించాము' అని వాక్యం.

**సొంతవాక్యాలు :**

1. దేవరాయలు రాజ్యాలను జయించి విజయోత్సవం జరుపుకున్నారు.
2. ప్రధాని సామాజికాభివృద్ధి జరగాలని పథకాలను రూపొందించారు.
3. తండ్రి మరణంతో బాధతో రవి గుండెలు బరువెక్కాయి.
4. క్రికెట్‌లో పరాజయం పొందడంతో పాకిస్తాన్ జట్టు నీరుకారి పోవడం గమనించాను.

## 8. సముద్రలంఘనం

### PAPER - I : PART - A

**1.** శ్రీమద్రామాయణంలో హనుమంతుని పాత్ర అనుపమానమైనదిగా పేర్కొనవచ్చు. హనుమంతుడు ప్రభుభక్తి పరాయణుడు. గొప్ప వక్త, సాటిలేని బలం కలవాడు, బుద్ధికుశలుడు, వ్యాకరణ పండితుడు, సేవా ధర్మపరాయణుడు, నిరంతరం సత్యమునే పలుకువాడు, హనుమంతుని స్వామిభక్తి తిరుగులేనిది. దైవభక్తి ఇతనికి ఉగ్గుపాలతో పెట్టిన విద్య. యుద్ధ విద్యలయందు ఆరితేరినవాడు. కోరిన రూపమును ధరించగల సమర్థుడు. హనుమంతుని గుణములు అద్భుతములు, అపారములు. సీతాన్వేషణలోను, లంకాదహనంలోను, రావణునికి సందేశాన్ని ఇవ్వడంలోను ఇతనికి ఇతడే సాటి. లంకానగరంలో హనుమంతుడు చూపిన సాహసం వీరులందరికి ఆదర్శప్రాయమైనది.

**2.** రామాయణంలో నాకు నచ్చిన పాత్ర హనుమంతుడు. హనుమంతునకు, ఆంజనేయుడు, అంజనీపుత్రుడు, వాయునందనుడు, మారుతి, పవనకుమారుడు అని పేర్లు. హనుమ పుట్టుకతోనే మహాబలశాలి. గొప్ప శూరుడు. పసితనంలోనే పండు అనుకొని సూర్యుణ్ణి మింగేయడానికి ఆకాశానికి ఎగిరినవాడు.

ఆంజనేయుడు స్వామి భక్తి పరాయణుడు. తన యజమానికి ఎంతో నమ్మకంగా సేవ చేసే వ్యక్తి అని అర్థం. అతను సుగ్రీవునికి నమ్మిన బంటు, తర్వాత శ్రీరామునికి పరమభక్తుడయ్యాడు. తన మాటల నేర్పుతో రామలక్ష్మణు లకు సుగ్రీవునితో మైత్రి కుదిర్చాడు. అంతటి వాక్చతురుడు హనుమంతుడు. వేదవేదాంగాలలో గొప్ప పండితుడైనా ఎప్పుడూ వినయంగానే ఉంటాడు. సీతను వెతకడానికి సమర్థుడిగా అందరిచేత ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అందుకే రాముడు అతనికి తన ముద్రికను ఇచ్చాడు.

వానరవీరుల ప్రేరణతో మహాసముద్రాన్ని దాటాడు. వెళ్ళిన పని సాధించుకొని వస్తానని ఆత్మవిశ్వాసం చాటాడు. సముద్రంలో మైనాకుడు ఆతిథ్యానికి ఆహ్వానించినా విశ్రాంతి తీసుకోని కార్య దక్షుడు. సింహిక అనే రాక్షసిని చంపిన వీరుడు. సీత జాడ దొరకక ఆత్మహత్యకు ప్రయత్నించి కూడా విచక్షణతో ప్రాణాలు నిలుపుకున్న తెలివిగలవాడు. లంకలో అణువణువూ వెదకి సీతమ్మను గుర్తించిన కార్యశూరుడు. సీతను చూసి రమ్మంటే ఆ పనితోపాటు లంకను కూడా కాల్చి వచ్చిన హనుమంతుడు సమయానుకూలంగా ఎట్లా ప్రవర్తించాలో తెలిసిన మహనీయుడు.

### PAPER - II : PART - A

1. గంగిగోవు పాలు గరిటెడు చాలు.
2. ఖరము అనగా గాడిద.
3. భక్తితో కూడిన తిండి పట్టెడు కావాలి.
4. "విశ్వదాభిరామ వినురవేమ" అనేది ఈ పద్యానికి మకుటం.

### PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) C | 2) B | 3) C | 4) D | 5) B |
| 6) B | 7) C | 8) B | 9) C | 10) B |
| 11) A | 12) A | 13) B | | |

### PAPER - II : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) B | 2) A | 3) D | 4) D | 5) B |
| 6) C | 7) A | 8) D | 9) B | |

**జాతీయాలు :**

1. నూతన సృష్టిని గూర్చి తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడతారు.
2. అసాధ్యమైన దానిని సాధించారని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.
3. శూన్యంగా కనిపించునది అని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.
4. ప్రశస్తమైన, రుచికరమైన వంట అని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.
5. కచ్చితమైన, తీక్షణమైన శపథం అని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

**సొంతవాక్యాలు :**

1. నభోవీధిపై రవిబింబం ప్రకాశించింది.
2. తుఫాను సమయంలో గాడ్పు వేగంగా వచ్చింది.
3. అర్జునుడు కార్ముకం చేతబట్టి యుద్ధం చేశాడు.
4. బాలుడు సంగీతాన్ని రిక్కించి వింటున్నాడు.

## 9. మాణిక్యవీణ

### PAPER - I : PART - A

**1.** మాణిక్యవీణ పాఠ్యభాగ రచయిత విద్వాన్ విశ్వం. వీరు అనంతపురం జిల్లాలో జన్మించారు. 1915 – 1987 మధ్య కాలంలో జన్మించారు. ఈయన సంస్కృతం, తెలుగు, ఆంగ్ల భాషల్లో పండితులు. వివిధ పత్రికల్లో పనిచేశారు.

'కాదంబరి'తో సహా అనేక సంస్కృత గ్రంథాలను తెలుగులోనికి అనువదించారు. పత్రికలలో 'అవి – ఇవి', 'తెలుపు – నలుపు', 'మాణిక్యవీణ' మొదలైన శీర్షికలతో రచనలు చేశారు. భాష, సాహిత్యం, సమాజం, నైతిక విలువలు మొదలైన అంశాలపై రాసిన విశ్వం సంపాదకీయాలు విలువైనవి. 'పెన్నేటిపాట', 'ఒకనాడు' అనే కావ్యాలను, 'ప్రేమించాను' అనే నవలను రచించారు. కళాప్రపూర్ణ, డి.లిట్ వంటి డిగ్రీలను అందుకొన్నారు.

**2.** విద్వాన్ విశ్వం 'మాణిక్యవీణ' అనే పాఠ్యభాగాన్ని రచించారు. ఈ పాఠ్యభాగంలో మానవ పరిణామంలోని సౌందర్యాన్ని, కృషిని, సాధన సంపత్తిని, తాత్వికతను కవి చక్కగా ఆవిష్కరించారు.

గుహల్లో జీవించిన ఆదిమానవుడు గుర్రాల్ని జింకల్ని, ఆ గోడలపైగీసి చిత్రలేఖనంలో నేర్పు సంపాదించాడు. మానవుడు ఆటవిక దశలోనే తన గాన మాధుర్యంతో ఎండిన చెట్లను చిగురింపచేశాడు. పాటకు తగ్గట్టుగా కాలికి గజ్జెలు కట్టుకొని నాట్యం చేశాడు. స్వరానికి అనుగుణంగా పాటలు పాడాడు.

కళల్ని మానవుడు జీవితంలో అంతర్భాగం చేసుకున్నాడు. మానవుడు ప్రకృతిని పాఠశాలగా చేసికొని కళాభిరుచి పెంపొందించుకున్నాడు.

మానవుడు చక్రాన్ని కనుక్కొన్నాడు. లిపిని కనుక్కున్నాడు. నిప్పును కనుక్కున్నాడు. తప్పటడుగుల నుండి గొప్ప నృత్యాలు నేర్చుకున్నాడు. అరుపుల నుంచి అర్థవంతమైన మాటలు నేర్చుకున్నాడు. ఆ మాటలతో జానపదాలు అల్లుకున్నాడు. సారవంతమైన భూమి నుండి ఆహారాన్ని పండించుకున్నాడు. మనసుకు ఉల్లాసం కల్గించే కళలను ఆవిష్కరించాడు.

## PAPER - II : PART - A

**1.** 1. పసిబాలుడు (శిశువు)
2. భాషరాదు, లేచి నిలబడటం రాదు.
3. పుట్టినవాడు
4. ఇతని దేశం (ఎక్కడివాడో)

**2.**

మచిలీపట్నం,
18-8-2017.

ప్రియమైన మిత్రురాలు ప్రసన్నదుర్గకు,

నీ మిత్రురాలు వ్రాయునది నేను బాగా చదువుతున్నాను. నీవు కూడా బాగా చదువుతున్నావని ఆశిస్తున్నాను. ముఖ్యంగా వ్రాయునది. విద్యార్థులు కేవలం పాఠశాల్లో చెప్పే అంశాలే గాక ఇతర విషయాలను తెలుసుకోవాలి. నిత్యం ప్రపంచంలో జరుగుతున్న వార్తలను విశ్లేషణాత్మకంగా తెలుసుకోవాలి. దీనికి గ్రంథాలయాలే ప్రధాన సాధనాలు. అందువల్ల విద్యార్థులు తీరిక సమయంలో పాఠశాలలోని, నగరంలోని, గ్రామంలోని గ్రంథాలయాలకు వెళ్ళి దిన పత్రికలను, సాహిత్య పత్రికలను శ్రద్ధగా చదవాలి. పాఠ్యాంశ విషయాలకు సంబంధించిన విషయాలను కూడా చక్కగా తెలుసుకోవాలి. అందువల్ల నీవు కూడా ప్రతిరోజు గ్రంథాలయాలకు వెళ్ళి వార్తాపత్రికలను తప్పక చదువుతావని ఆశిస్తున్నాను. పెద్దలందరికి నమస్కారాలు తెలుపగలవు.

ఇట్లు
నీ ప్రియ మిత్రురాలు,
× × × ×.

**చిరునామా :**
పి. ప్రసన్న దుర్గ, 10వ తరగతి,
ఆంధ్రప్రదేశ్ గురుకుల బాలికల పాఠశాల,
చుండూరు,
గుంటూరు జిల్లా,
ఆంధ్రప్రదేశ్.

**3.** **అభినందన పత్రం**

మిత్రుడు రవికాంత్‌కు,

నీవు రాష్ట్రస్థాయి స్కౌట్స్ అండ్ గైడ్స్ జంబోరీలో పాల్గొని, మన ముఖ్యమంత్రిగారి చేతులమీదుగా ఉత్తమ స్కౌటుగా మొదటి బహుమతిని అందుకున్నావని తెలిసింది. ఇది మన పాఠశాల విద్యార్థులందరికీ గర్వకారణము. మన పాఠశాల పేరును నీవు రాష్ట్రస్థాయిలో నిలబెట్టావు. నీకు మన విద్యార్థులందరి తరపునా, నా శుభాకాంక్షలు, అభినందనలు.

నీవు మొదటి నుండి చదువులోనూ, ఆటపాటలలోనూ ఉత్తమ విద్యార్థిగా పేరుతెచ్చుకుంటున్నావు. ఈరోజు ఇంత ఉన్నతమైన బహుమతిని అందుకున్నావు. నీవు మన పాఠశాల విద్యార్థులందరికీ ఆదర్శప్రాయుడవు. నీవు సాధించిన ఈ విజయాన్ని మన విద్యార్థినీ విద్యార్థులంతా, హార్దికంగా అభినందిస్తున్నారు. నీకు మా అందరి జేజేలు.

ఉంటా,

ఇట్లు
కె. శ్రీకాంత్ రవివర్మ,
10వ తరగతి,
మునిసిపల్ హైస్కూలు,
కావలి.

## PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) D | 2) B | 3) A | 4) B | 5) A |
| 6) A | 7) D | 8) A | 9) B | 10) D |
| 11) B | 12) B | | | |

## PAPER - II : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) B | 2) A | 3) D | 4) B | 5) A |
| 6) C | 7) D | | | |

**జాతీయాలు :**

1. నిరంతరం, ఎల్లప్పుడు అని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.
2. అందరిని ఆకర్షించు అని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.
3. ఇంటిలోని వారందరూ, కుటుంబ సభ్యులందరు కలిసి అని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.
4. పనులతో గాని, సమస్యలతోగాని తీరిక లేకుండా ఉండే స్థితిని తెలియజేయు సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.

**సొంతవాక్యాలు :**

1. రాష్ట్రాభివృద్ధికి అనావృష్టి గొడ్డలిపెట్టు గా తయారైంది.
2. నదుల అనుసంధానం జరిగిన రోజును ప్రముఖదినంగా భావించ వచ్చు.
3. నటులు తమ నటనతో అందరిని ఆకట్టుకుంటారు.
4. వివాహానికి ఇంటిల్లిపాది ప్రయాణమై వెళ్ళాము.
5. కొందరు విద్యార్థులు పొద్దస్తమానం చదువుతుంటారు.
6. పసిపిల్లల అలవిమాటలు అందరిని ఆకట్టుకుంటాయి.
7. నగర ప్రజలు వాతావరణ కాలుష్యంతో సతమతం అవుతున్నారు.
8. పేదలు ఆకలిమంటలతో కడుపులు మాడ్చుకొని జీవిస్తున్నారు.

## 10. గోరంత దీపాలు

## PAPER - I : PART - A

**1.** 1. నేను దేనికి సాహసించలేదు ?
2. ఆయన ఏమని అడిగాడు ?
3. ఆప్యాత ఎలా ఉంటుంది ?
4. కృతి దేనికి పరాష్ఠ ?

**2.** 'కన్నుల పండుగ' కనులతో చూడ్డానికి వేడుక అని అర్థం. అందమైన పూలతోటను కానీ, అందమైన ఒక ప్రకృతి దృశ్యాన్ని కానీ చూస్తే మన కళ్ళకు సంతోషం కలుగుతుంది. మనకు కావలసిన బంధువు దూరాన్నుండి మన ఇంటికి వస్తే అతణ్ణి చూడడం మనకు కన్నుల పండుగగా ఉంటుంది.

సంక్రాంతికి పెట్టిన రంగు రంగుల ముగ్గుల్ని చూస్తే కన్నుల పండుగగా ఉంటుంది. పెళ్ళికి పందిరిని రంగు రంగుల విద్యుత్తు దీపాలతో అలంకరిస్తే మనకు చూడడానికి కన్నుల పండుగగా ఉంటుంది.

**3.** ఒక వృద్ధుడు విద్యానగరాన్ని ఏర్పాటుచేశాడు. అందులో అనాథలు, అభాగ్యులు అయిన పిల్లలకు విద్యాబుద్ధులను నేర్పుతాడు. వసతిసౌకర్యాలను కల్పిస్తాడు. ఆ ప్రాంతం ప్రశాంత రమణీయంగా ఉంటుంది. ఎత్తైన చెట్లు ఉంటాయి. చల్లని గాలులు, మనసును ఆహ్లాదపరుస్తాయి. ఆ ప్రాంతానికి అతడే మకుటంలేని మహారాజు. ఆ మహనీయుని అండదండలతో ఆ ప్రాంతం వర్ధిల్లుతుంది. గోరంత దీపాలను వెలిగిస్తున్నాడు. అవే కొండంత వెలుగును లోకానికి అందిస్తున్నాయి. అతని పనిలో స్వార్థంలేదు. పైగా త్యాగం ఉంది.

వృద్ధుడు ఒకసారి రైలు ప్రయాణం చేస్తున్నాడు. అతనికి రైలుపెట్టెలో ఒక అనాథబాలుడు కనిపించాడు. అతని శ్రమ జీవితాన్ని చూచాడు. అతని జీవితంలో మార్పు తీసుకొని రావాలనుకున్నాడు. వెంటనే ఆ బాలుడిని పిలిచి తన విద్యా నగరంలో చదువుకొనమని చెప్పాడు. అతడు చెప్పినట్లుగానే చదువుకున్నాడు. మంచి ఉద్యోగాన్ని పొందాడు. గోరంతదీపంగా ఉన్న అతడు కొండంత వెలుగును ఇచ్చాడు.

ఆ కుర్రవాడు తన కృతజ్ఞతను తెలిపేందుకు విద్యా నగరానికి వచ్చాడు. ఉయ్యాలలో ఊగుతున్న వృద్ధుడిని సమీపించి నమస్కరించాడు. కృతజ్ఞతాపూర్వకంగా కన్నీళ్ళు రాల్చాడు. వారిద్దరి మధ్య ప్రగాఢమైన అనుబంధం ఏర్పడింది. అది అనిర్వచనీయమైన అనుభూతి.

## PAPER - II : PART - A

**1.** 1. తెలుగు పంచకావ్యాల్లో మొదట లెక్కపెట్టదగిన కావ్యం ఏది ?

2. ఆంధ్ర ప్రబంధ కవులలో ఎవరిని శ్రేష్ఠునిగా గౌరవిస్తారు ?

3. 'ఆంధ్రకవితా పితామహుడు' అనే బిరుదు పొందిన కవి ఎవరు ?

4. పెద్దన కవి సహజంగా ఉన్నతుడు కావడానికి కారణం ఏమిటి ?

**2.** 1. హరి అపర్ణ

2. ఉగ్రవాదం

3. సాయి చంద్రిక

4. ప్రజల ప్రభుత్వ

## PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) A | 2) C | 3) C | 4) C | 5) B |
| 6) B | 7) B | 8) C | 9) C | |

## PAPER - II : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) C | 2) D | 3) D | 4) A | 5) D |
| 6) A | | | | |

**జాతీయాలు :**

1. ఎంతో అనుభవాన్ని గడించడం అని అర్థం. జీవితంలో ఎలా బ్రతకాలో తెలుసుకున్న వ్యక్తిని తెలియజేయు సందర్భంలో దీన్ని వాడుతారు.

2. చూడడానికి మిక్కిలి ఆనందాన్ని కలిగించే సందర్భంలో ఈ జాతీయాన్ని వాడుతారు.

**సొంతవాక్యాలు :**

1. సాహిత్య రంగంలో మహాకవి కాళిదాసు మకుటం లేని మహారాజు లాగా కీర్తి పొందాడు.
2. అరణ్య ప్రదేశంలో ప్రశాంతతతో కూడిన వాతావరణం ఉంటుంది.
3. పేదల గుడిసెలో దీపం వెలిగింది.
4. సంజ వెలుగులో తటాకంలోని నీరు కొత్త అందాలను సంతరించుకుంది.
5. ప్రకృతి అందాలను ప్రజలు తదేకంగా చూస్తున్నారు.
6. విజయ తన శరీరం నిండా పసుపును పులుముకుంది.
7. లత పాఠాన్ని చక్కగా ఆకళింపు చేసుకున్నది.
8. పుట్టినరోజున తల్లిదండ్రుల ఆశీర్వాదం పొందాలి.

# 11. భిక్ష

## PAPER - I : PART - A

**1.** మానవునికి అంతర్గత శత్రువు కోపం. ఇది సర్వఅనర్థాలకు మూలం. కోపం వల్ల విచక్షణాజ్ఞానం నశిస్తుంది. ఆలోచనాశక్తి తగ్గుతుంది. అసూయాద్వేషాలు పెరుగుతాయి. కోపం చదువుకు దూరం చేస్తుంది. బంధువులు, క్రమంగా దూరం అవుతారు. కుటుంబంలో వైషమ్యాలు పెరుగుతాయి. కోపం వల్ల ఎన్నో రోగాలు కూడా వస్తాయి. జరుగవలసిన పనులు కూడా ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది. ఇరుగుపొరుగు వారితో తగాదాలు వస్తాయి.

శాంతం మానవునికి రక్ష. అది మానవీయ విలువలను పెంచుతుంది. మనశ్శాంతి దొరుకుతుంది. శాంతీయుత జీవనం ద్వారా మైత్రి పెరుగుతుంది. బాంధవ్యాలు వృద్ధిపొందుతాయి. సుఖమయజీవనం కలుగుతుంది. ప్రపంచ దేశాల మధ్య యుద్ధవాతావరణం నశిస్తుంది. అందువల్ల మానవులందరు శాంతిని పొందాలి. కోపాన్ని తొలగించుకోవాలి.

**2.** "అన్ని దానములలో అన్నదానమె గొప్ప" అని పెద్దలన్నారు. అన్నదానం వలన దానం చేసిన వారికీ, పొందిన వారికీ కూడా సంతృప్తి కలుగుతుంది.

డబ్బు దానం చేస్తే తీసుకొనే వారికి ఎంత తీసుకున్నా తృప్తి ఉండదు. మరికొంత కావాలనిపిస్తుంది. వస్త్రదానం చేస్తే బాగుంది, బాగాలేదు అంటూ రకరకాలుగా వ్యాఖ్యానిస్తారు. భూదానం, గోదానం ఇటువంటివన్నీ కూడా మితం లేనివి. శక్తికి మించినవి. పుచ్చుకున్న వారికి తృప్తి నివ్వవు.

అదే అన్నదానమైతే మన శక్తికొద్దీ దానం చెయ్యవచ్చు తినేవారు కడుపునిండగానే 'ఇకచాలు' అంటారు. ఆకలి వేసినప్పుడు తిన్న భోజనం అమృతం లాగా ఉంటుంది. అందుకే ఎంతో సంతోషంగా తిని 'అన్నదాతా సుఖీభవ' అని దీవిస్తారు.

ఈ విధంగా అన్నదానం చేయటం వల్ల కొంత వరకు తోటివారి ఆకలి బాధలను తప్పించగలం. సమాజసేవ చేయగలం. ఆకలి బాధ తీరినవారు శక్తి తెచ్చుకొని తమ పనికి పోగలుగుతారు. కాబట్టి అన్నదానం చాలా గొప్పది.

## PAPER - II : PART - A

**1.** 1. సంపద కలిగినప్పుడు బంధువులు వస్తారు.
2. చెరువు నిండినప్పుడు అక్కడ కప్పలు చేరతాయి.
3. ఈ పద్యంలో బంధువుల రాకను, కప్పలతో పోల్చాడు.
4. ఈ పద్యం సుమతీ శతకంలోనిది.

**2.** **యాచన మానండి. మాన్పించండి.**

నరులారా !

మానవులు కాయకష్టంచేసి జీవించాలి. ఆత్మాభిమానంతో జీవించాలి. ఇతరుల ముందు చేయిచాచి యాచించకూడదు. కృషితోనాస్తి దుర్భిక్షం అని అంటారు. కష్టించి పనిచేసే వారిని సమాజం గౌరవిస్తుంది. సోమరిపోతుల్లా జీవించాలని కోరుకోకండి. ఆత్మవిశ్వాసంతో జీవించండి. అందరికి ఆదర్శంగా నిలుస్తారు. తోటివారికి సహాయపడండి. యాచన మానండి. కష్టంతో జీవించండి.

ఇట్లు,
యాచక వ్యతిరేక కమిటీ.

**3.** **కోపంవీడు కోపం అనర్థదాయకం సహనం పొందు**

మిత్రులారా ! మానవుల అంతర్గత శత్రువు కోపం. అరిషడ్వర్గాలలో కోపం ప్రధానమైనది. అన్ని అనర్థాలకు కోపం మూలం. దీనివల్ల విచక్షణాజ్ఞానం నశిస్తుంది. ఆవేశం కలుగుతుంది. ఆలోచనా శక్తి కోల్పోతాడు. స్నేహం దెబ్బతింటుంది.

కోపం ఆత్మీయులను దూరం చేస్తుంది. బంధువులతో సంబంధాలను దూరం చేస్తుంది. మానవీయ సంబంధాలను, నైతిక విలువలను కోల్పోతాడు. సమాజంలో గౌరవం తగ్గుతుంది. సహజీవన మాధుర్యం క్రమంగా నశిస్తుంది. హింసాయుత ప్రవృత్తి అలవడుతుంది.

అందువల్ల మనంకూడా కోపాన్ని వదలిపెట్టాలి. శాంతిని పొందాలి. అందరితో నవ్వుతూ మాట్లాడాలి. కోపాన్ని వదలి నూరు సంవత్సరాలు సుఖంగా జీవించాలి. అదే మనకు ఆరోగ్య రక్ష.

ఇట్లు,
ఆరోగ్య సంరక్షణ కమిటీ,

× × × × ×

## PAPER - I : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) B | 2) C | 3) B | 4) A | 5) D |
| 6) C | 7) B | 8) C | 9) D | 10) D |
| 11) C | 12) D | 13) A | 14) B | 15) A |
| 16) B | 17) D | | | |

## PAPER - II : PART - B

| | | | | |
|---|---|---|---|---|
| 1) D | 2) D | 3) D | 4) A | 5) B |
| 6) D | 7) C | | | |

**జాతీయాలు :**

1. కొద్దిపాటి సాయము చేయుట అనే అర్థంలో ఈ జాతీయం వాడతారు.
2. ఇంటిలోని వారందరు అని తెలియజేయు సందర్భంలోని ఈ జాతీయం వాడతారు.
3. మిక్కిలి కోపాన్ని ప్రదర్శించిన సందర్భంలో ఈ జాతీయాన్ని వాడతారు.

**సొంతవాక్యాలు :**

1. దసరా ఉత్సవాలు రాజధానిలో కనులపండుగగా జరిగాయి.
2. సమాజంలోని అసమానతలను రూపుమాపడానికి ప్రభుత్వం కంకణం కట్టుకొనింది.
3. శిష్యులు గురువులకు తలలో నాలుకగా ఉంటారు.

# 12. చిత్రగ్రీవం

## PAPER – I : PART – A

**1.** 1. చిత్రగ్రీవాన్ని పిట్టగోడమీద వదిలితే ఏం చేసేది ?
2. రచయిత పిట్టగోడ కింద శనగగింజలు పోసి ఏమి చేశాడు ?
3. ఆ నాటకం ఎంతకాలం సాగింది ?
4. ఈ పేరాలో గల సమాస పదాల్ని గుర్తించి, అది ఏ సమాసమో తెల్పండి.
5. గింజల్ని తినమని చిత్రగ్రీవాన్ని పిలిస్తే, అది ఏమి చేసింది ?

**2.** 1. కోల్‌కతాలో ఉండే పావురాల సంఖ్య ఎంత ?
2. కోల్‌కతాలో కుర్రవాళ్ళ వద్ద ఉండే పావురాలు ఏ జాతివి ?
3. భారతదేశం ప్రపంచానికి అందించిన పావురాల జాతులు ఏవి ?
4. రాజులు, రాణులు పావురాలను ఎక్కడ పెంచుతారు ?
5. సామాన్యులూ, నిరుపేదలూ పావురాలను ఎక్కడ పెంచుతారు ?

**3.** చిత్రగ్రీవాన్ని తండ్రిపక్షి గద్దించింది. ఆ గద్దింపుల నుండి తప్పించుకోవడానికి చిత్రగ్రీవం గోడమీద పక్కపక్కకు జరిగింది. చిత్రగ్రీవం మీద తండ్రిపక్షి అకస్మాత్తుగా తన భారాన్ని అంతా మోపింది. దాంతో చిత్రగ్రీవం కాలుజారింది. చిత్రగ్రీవం తన రక్షణ కోసం అప్రయత్నంగా రెక్కలు విప్పి గాలిలో ఎగిరింది. అలా ఎగరడం వల్ల రొప్పుతున్న చిత్రగ్రీవాన్ని తల్లిపక్షి లాలించింది. చిన్నపిల్లలు నడక నేర్చుకోవడానికి వీలుగా పెద్దవారు చిన్నపిల్లలు వేళ్ళు పట్టుకొని తాము దగ్గరుండి నడిపిస్తారు. గోడసాయం ఇచ్చి పిల్లల్ని నడిపిస్తారు. ఒకవేళ పిల్లలు పడిపోతే వారిని దగ్గరకు తీసుకొని బుజ్జగిస్తారు.

**4.** సరైన సమయంలో గుడ్డును బద్దలుకొట్టి, తల్లిపక్షి పిల్లపక్షిని ఈ లోకంలోకి తెస్తుంది. అలా వచ్చిన పిల్లపక్షి నోటికి, ఆహారం తల్లిపక్షి, తండ్రిపక్షి కూడా అందిస్తాయి. పక్షిపిల్లకు కావలసిన వెచ్చదనాన్ని తల్లి, తండ్రి పక్షులు అందిస్తాయి.

పెద్దపక్షులు, పిల్లపక్షుల నోళ్ళలో తాము సంపాదించిన ధాన్యపు గింజల నుండి వచ్చిన పాలను పోస్తాయి. ఆ పోసిన పదార్థం మెత్తగా ఉంటుంది. పెద్దపక్షులు తాము సంపాదించిన గింజల్ని, విత్తనాల్ని తమ కంఠంలో నాననిచ్చి మెత్తబరుస్తాయి. ఆ తర్వాత పిల్లలకు దాన్ని ఆహారంగా ఇస్తాయి. పిల్లపక్షులకు నెలరోజులు వచ్చేవరకూ కూడా, ముందు గింజల్ని తమ కంఠంలో నానబెట్టి తర్వాతే పక్షులకు ఇస్తాయి.

పక్షులు గూళ్ళను నిర్మించి, అందులో మెత్తటి ఆకులు, అలములు చేర్చి, పిల్లపక్షులకు మెత్తదనాన్ని, వెచ్చదనాన్ని చేకూరుస్తాయి. తండ్రిపక్షి, పిల్లపక్షులను గదమాయించి, ఎగరడం నేర్పిస్తుంది. తల్లిపక్షి, పిల్లపక్షికి అలసట రాకుండా తాను దగ్గరుండి ఎగరడం నేర్పిస్తుంది. తల్లిపక్షి, తండ్రిపక్షి పిల్లపక్షులను శ్రద్ధగా రక్షిస్తాయి, లాలిస్తాయి.

## PAPER – II : PART – A

**1.** 1) బీడు భూములంటే – పంట పండని భూములు (లేదా) పంటనివ్వని భూములు.

2) జీవనోపాధి కోసం రైతులు ఆధారపడేది – వ్యవసాయ భూములపై

3) విద్యా, వైద్య సౌకర్యాల గురించి అడగని వాళ్ళు – పేదవాళ్ళు.

4) దళారులు చేసేపని – పేదవాళ్ళ శ్రమను దోపిడి చేయటం.

**2.** 1) మూగజీవాలను కాపాడండి – కారుణ్యాన్ని చాటండి.

2) పక్షులను వేటాడవద్దు – దానవత్వాన్ని పెంచవద్దు.

3) పక్షులను రక్షించాలి – పర్యావరణాన్ని కాపాడాలి.

4) వన్యప్రాణి సంరక్షణ – అదే మన తక్షణ కర్తవ్యం.

5) ప్రాణి హింస వద్దు – శాంతి మాత్రమే ముద్దు.

6) రంగురంగుల పక్షులు – అడవికి సోయగాలు.

7) పక్షుల కిలకిలారావాలు – ప్రకృతికి సరాగాలు.

8) అడవులను నరకవద్దు – ప్రాణులను చంపవద్దు.

9) పక్షిజాతిని కాపాడండి – మానవత్వాన్ని చాటండి.

10) పక్షులను వేటాడవద్దు – పక్షులకు స్వేచ్ఛ ప్రసాదించు.

## PAPER – I : PART – B

1) A 2) B 3) A 4) D 5) D

## PAPER – II : PART – B

1) B 2) B 3) D 4) D

**జాతీయాలు :**

1. యుద్ధంలో భయపడి పారిపోయిన సందర్భంలోను, ఏకాకిగాను, అవమానంతోను వెనుదిరిగిన సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.
2. మిక్కిలి కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఉండాలని చెప్పే సందర్భంలో ఈ జాతీయం వాడుతారు.

**సొంతవాక్యాలు :**

1. తుఫాను బాధితులకు సహాయం చేసే విషయంలో అధికారి తన నిస్సహాయతను వ్యక్తం చేశారు.
2. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు నిరాటంకంగా సాగుతున్నాయి.
3. ప్రజలందరు సుభిక్షమైన రామరాజ్యం కోరుకుంటారు.
4. ఉపకారం పొందినప్పుడు విశ్వాసాన్ని ప్రదర్శించడం మన ధర్మం.
5. విజయదశమి రోజున చేపట్టిన పని సంపూర్ణంగా విజయవంతం అయింది.

❖❖❖❖❖